GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శుక్రవారం- ఫిబ్రవరి 02- 2024 పేజీలు : 3

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

GST IN - 36FDKPS 1308PZX

అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్

- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్

tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter

ప్రెసమీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్లు కోసం

దేశంలో ఎక్కడి వారు అయినా సంప్రదించండి :

8919710365 కు కాల్ చేయండి

# మహిళల కోసం అనేక పథకాలు


- ఆర్థిక వ్యవస్థ లో కీలక మార్పులు
- పేరుకు మాత్రమే తాత్కాలిక బడ్జెట్
- ఆర్థిక మంత్రి నిర్మలాసీతరామన్



**టి మీడియా, ఫిబ్రవరి 1, ఢిల్లీ :** పేరుకు మాత్రం ఇది తాత్కాలిక బడ్జెట్టే. కానీ వచ్చేది తమ సర్కారే అని సంకేతాలు ఇవ్వడానికి నిర్మలా సీతారామన్ ప్రయత్నించారు. దేశంలో మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని, ఇది వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దారితీస్తోందని ఆర్థిక మంత్రి అన్నారు. లఖపతి దీదీ పథకం కింద దేశంలో కోటి మంది లఖపతి దీదీలు ఉన్నారు. దీని లక్ష్యాన్ని 2 కోట్ల నుంచి 3 కోట్లకు పెంచి 3 కోట్ల లక్షపతి దీదీలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ క్యాన్సర్‌ను అరికట్టేందుకు 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ వేస్తారు. ఇటీవలి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు కనిపిస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయన్నారు. ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి, ఉపాధి పొందేందుకు వీలుగా ప్రజల ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించామని గుర్తు చేశారు. సమ్మిళిత అభివృద్ధిపైనే ప్రభుత్వం దృష్టి సారించి, అన్ని వర్గాలకు, ప్రజలందరికీ అభివృద్ధి అనే చర్చ జరుగుతోంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పీఎం ఆవాస్ కింద 70 శాతం ఇళ్లను మహిళలకు అందించామన్నారు ఆర్థిక మంత్రి. ప్రధానమంత్రి సంపద యోజన ద్వారా 38 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వ్యాక్సిన్ 9 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ ఆయుష్మాన్ భారత్ ప్రయోజనాలు అందజేస్తున్నామన్నారు. మధ్యతరగతి ప్రజల కోసం గృహనిర్మాణ ప్రణాళిక ప్రారంభించడం జరిగింది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 3 కోట్ల ఇళ్లు నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరిందని, వచ్చే 5 ఏళ్లలో మరో 2 కోట్ల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూఫ్ టాప్ సోలార్ స్కీమ్ కింద ప్రజలకు 300 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి తెలిపారు. జన్‌ధన్ ఖాతాల్లో జమ చేయడం ద్వారా రూ.2.7 లక్షల కోట్లు ఆదా అయ్యాయని, ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ ఉన్నత స్థాయిలో ఉందని, దేశానికి కొత్త దిశానిర్దేశం, కొత్త ఆశలు కల్పించాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 11.8 కోట్ల మంది రైతులకు ప్రభుత్వ సహాయం అందించామని, కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామని ఆర్థిక మంత్రి తెలిపారు. దేశంలోని అన్నదాత ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రధానమంత్రి ఫసల్ యోజన ప్రయోజనం 4 కోట్ల మంది రైతులకు అందించబడుతోంది. 300 యూనివర్శిటీలు స్థాపించి మూడో వంతు మహిళలకు రిజర్వేషన్ కల్పించాం అన్న రు.

# వైసీపీ తీన్‌మార్ స్కెచ్..

## మూడు నియోజకవర్గాలపైనే స్పెషల్ ఫోకస్



**టి మీడియా, ఫిబ్రవరి 1, అమరావతి :** వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రావడమే ధ్యేయంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు వైసీపీ అధినేత జగన్. 'వై నాట్ 175' అంటూ అన్ని సీట్లలో పాగా వేస్తామని చెబుతున్నారు. దీనికి తగ్గట్టుగానే అభ్యర్థుల ఎంపికను కూడా పకడ్బందీగా చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో భారీ మెజారిటీ కూడా సాధించాలనేది వైసీపీ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో ఉన్న సీట్లన్నీ ఒక ఎత్తయితే.. ఆ మూడు నియోజకవర్గాలు మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు సీఎం జగన్. ఆ స్థానాల్లో ప్రతిపక్ష అభ్యర్థులను ఓడించడమే కాదు.. భారీ మెజారిటీతో గెలిచేలా టార్గెట్ పెట్టుకున్నారు. ఆ మూడు స్థానాలు కుప్పం, మంగళగిరి, భీమవరం. ఎస్.! ఇక్కడ ప్రత్యర్థ పార్టీల అభ్యర్థుల ఓటమి కోసం ముఖ్య నేతలను సైతం రంగంలోకి దించారు. కుప్పం నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబును భారీ మెజారిటీతో ఓడించాలని సీఎం ఆలోచన.. అందుకే కుప్పంపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. చంద్రబాబుకు కుప్పంలో సొంత ఇల్లు కూడా లేదని పదేపదే ఎద్దేవా చేస్తూ వచ్చారు. కుప్పం అభివృద్ధికి చంద్రబాబు చేసిందేమీ లేదని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కుప్పంలో వైసీపీ తరపున భరత్‌ను చంద్రబాబుపై పోటీకి సిద్ధం చేశారు. స్వయంగా సీఎం జగన్ ఫోకస్ పెట్టడంతో పాటు సీనియర్ మంత్రి పెద్దిరెడ్డికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. చిత్తూరు జిల్లా వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్‌గా ఉన్న పెద్దిరెడ్డి కుప్పంలో గెలుపుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. చంద్రబాబు హయాంలో కుప్పంకు కనీసం మంచినీరు కూడా ఇవ్వలేకపోయారని.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కుప్పం అభివృద్ధి జరిగిందని విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. మరో నియోజకవర్గం మంగళగిరి.. చంద్రబాబు కుమారుడు లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి స్థానంలో కూడా విజయం సాధించేలా వైసీపీ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గత ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణా రెడ్డిపై లోకేష్ ఓటమి పాలయ్యారు. ఈసారి ఆర్కే పార్టీ వీడటంతో గంజి చిరంజీవిని పోటీకి పెట్టారు సీఎం జగన్. బీసీ సామాజికవర్గానికి చెందిన చిరంజీవి.. గతంలో టీడీపీ తరపున పోటీ చేశారు. అయితే నారా లోకేష్‌కు అడ్డుకట్ట వేసి విజయం సాధించేలా చూడాల్సిన బాధ్యతను ఎంపీ విజయసాయిరెడ్డికి అప్పగించారు. ఇప్పటివరకూ గుంటూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్‌లుగా ఉన్న ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ స్థానంలో విజయసాయిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే సాయిరెడ్డి మంగళగిరి పార్టీ నేతలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఇంతవరకూ మంగళగిరిలో ఒక్కసారి కూడా టీడీపీ గెలవలేదు. ఈసారి కూడా అవకాశం ఇవ్వొద్దని విజయసాయిరెడ్డి నేతలకు సూచిస్తున్నారు.

మరో కీలక స్థానం భీమవరం.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో భీమవరంతో పాటు గాజువాకలో కూడా పోటీ చేశారు. ఈసారి కూడా భీమవరం నుంచే బరిలో ఉంటారని సమాచారం. అందుకే కొన్నాళ్లుగా ఈ స్థానంపై వైసీపీ దృష్టి పెట్టింది. ఉమ్మడి గోదావరి జిల్లాల వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి భీమవరం స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇక్కడ వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గ్రంధి శ్రీనివాస్‌కు మళ్లీ టిక్కెట్ ఇచ్చింది వైసీపీ. పవన్ కళ్యాణ్ సామాజికవర్గం ప్రభావం ఈ నియోజకవర్గంలో ఎక్కువగా ఉంటుంది. అందుకే ఏ మాత్రం తేడా రాకుండా గెలుపు కోసం లెక్కలు వేసుకుంటున్నారు వైసీపీ నేతలు. పవన్‌ను మరోసారి ఓడించడం ద్వారా తమ సత్తా చాటాలని అనుకుంటున్నారు. ఈ మూడు స్థానాల్లో వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లడం ద్వారా రెండు పార్టీల అధ్యక్షులు, టీడీపీ ముఖ్యనేత లోకేష్‌ను ఓడించేలా వైసీపీ అధిష్టానం ముందుకెళ్తోంది.



# ప్రభుత్వ విద్య బలోపేతంకు ప్రా ధాన్యత

## -విద్యాశాఖపై సమీక్ష లో ఉపముఖ్యమంత్రి భట్టి

**టి మీడియా, ఫిబ్రవరి 1, హైదరాబాద్ :** ఇందిరమ్మ రాజ్యం స్థాపనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భటి విక్రమార్క తెలిపారు. బుధవారం డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో 2024-25 వార్షిక బడ్జెట్‌కు సంబంధించి విద్య శాఖ రూపొందించిన ప్రతిపాదనలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖలో అమలవుతున్న పథకాలు, విద్య వ్యవస్థ నిర్వహణ గురించి అధికారులు ఈసందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆనంతరం సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రతి మండలంలో ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని చెప్పారు. ఇంటర్ నేషనల్ స్కూల్స్ ఏర్పాటు కోసం కావాల్సిన భూములను గుర్తించాలని అధికారులకు అదేశాలు ఇచ్చామన్నారు. విద్యా బోధన, వసతుల కల్పన గురించి విద్య శాఖ ఉన్నతాధికారులను ఆధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ యూనివర్శిటీల్లో ఉపాధి కోర్సులను తీసుకురావాలని సూచించారు. యూనివర్శిటీల నుంచి బయటకు వచ్చిన వారు ఉద్యోగాలు పొందే విధంగా కోర్సులు ఉండాలన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రయివేటు వర్సీటీల్లో ఏం కోర్సులు ఉన్నాయి? మన వద్ద వాటిని ఏలా అభివృద్ధి చేయాలన్నదానిపై ఆలోచన చేయాలన్నారు. ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీలు లేనందున ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అనుమతులు లేకుండా కొన్ని ప్రయివేటు యూనివర్సిటీలు అడ్మిషన్‌లు ఇచ్చి పిల్లల భవితవ్యాన్ని ప్రశ్నార్ధకంగా మార్చిన వారిపై ఏలాంటి చర్యలు తీసుకున్నారని అడిగారు. ఇంటర్మీడియట్ బోర్డు మార్గ దర్శకాలు, నిబంధనల ప్రకారం విద్య సంస్థల నిర్వహణ ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. నిబంధనలు పాటించని కళశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఇవి కూడా చదవండిరాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ విద్యా సంస్థలను తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఉపేక్షించమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి సోలార్ విద్దుత్తు ఉత్పత్తి చేయడానికి ఆ భవనాలను విద్యుత్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరికి అప్పంగించాలన్నారు. బాసర త్రిబుల్ ఐటి నిర్వహణ గురించి ఆరా తీశారు. విద్యార్థుల తల్లిందండ్రులు ఆసంతృప్తి చేయడానికి కారణాలు ఏంటని అడిగారు. రాష్ట్రంలో మరో త్రిపుల్ ఐటీ అవసరం ఉందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో 84 శాతం జనాభా ఉన్న నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని పాలసీలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కనీస వసతులు లేనటువంటి విద్యా సంస్థలు సైతం వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయని వీటి నియంత్రణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల మొదలు యూనివర్సీటీల వరకు ఫీజుల నియంత్రణకు ముసాయిదా సిద్ధం చేస్తే బలమైన చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ గదులు ఏర్పాటుకు టెండర్లు పలిచి ఆరు నెలలైన ఎందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేకపోయారని అడిగారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, విద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బుర్ర వెంకటేశం, కమిషనర్ శ్రీ దేవసేన, ఫైనాన్స్ శాఖ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటి సీఎం సెక్రటరీ కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దిక్కున్న చోట చెప్పుకోండి

## - శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ రవికాంత్



**టీ మీడియా, ఫిబ్రవరి 1, గోదావరిఖని :** ఆర్ ఎఫ్ సి ఎల్ శ్రీ చైతన్య పాఠశాల లో ఆది నుంచి వివాదాస్పద సంఘటనలే, ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని చితకబాదిన ప్రిన్సిపాల్, ఆ సంఘటన తెలుసుకొని వెళ్ళిన తల్లిదండ్రులను దిక్కున చోట చెప్పుకోండి అని అహంకారంతో సమాధానం చెప్పడం చాలా బాధాకరమని గురుదక్షిణ అధ్యక్షులు విజయకుమార్ నారమళ్ళ అన్నారు. ఇంతకుముందు కూడా పాఠశాలలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించిన విలేకరులపై శ్రీ చైతన్య యాజమాన్యం పోలీస్ కేస్ పెట్టడం జరిగింది, అసలు ఈ విద్యాధికారులు ఏం చేస్తున్నట్లు, డిఈఓ ఎందుకింత నిర్లక్ష్యం చేస్తున్నట్లు, యాజమాన్యంతో ఏమైనా లోపాకారి ఒప్పందం చేసుకున్నట్ల అనే అనుమానాలు వస్తున్నాయన్నారు. అర్హత లేని టీచర్స్ తో విద్యను బోధింప చేస్తున్నారు అని గతంలో ఈ సంస్థపై ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే ఎన్టిపిసి శ్రీ చైతన్య పాఠశాలకి అనుమతులు లేవని కథనాలు కూడా వచ్చాయి, వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా ఆ సంస్థలపై చర్యలు తీసుకోకుండా ఎందుకు విద్యాధికారులు మౌనంగా ఉంటున్నారో అర్థం కాని విషయం, ఇటు విద్యార్థులనే కాకుండా ఆ సంస్థలో పనిచేసే గురువులను కూడా వేధిస్తున్నట్టు ఫిర్యాదులు ఉన్నాయి, అంతేకాకుండా ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా గురువులని విధులు నుంచి తొలగించిన ఆధారాలు క ఉన్నాయి, కొంతమంది గురువులకి వేతనాలు ఇవ్వకుండా వెళ్ళగొట్టినట్టు గురుదక్షిణకి ఫిర్యాదులు అందాయి, ఇన్ని సంఘటనలు జరుగుతున్నా విద్యాధికారుల మౌనం వెనుక కారణం ఏమై ఉంటుందనేది సందేహం. ఇకనైనా డి ఓ గారు స్కూల్ ని సందర్శించి ప్రిన్సిపాల్ రవికాంత్ ని వెంటనే విధులనుండి తొలగించాలని విజయ్ కుమార్ నారమల్ల డిమాండ్ చేశారు.



# కేంద్ర బడ్జెట్ నిరాశ పర్చింది

- -ఏ వర్గాన్ని సంతృప్తి పర్చలేదు
- - కె కేశవరావు, లోక్ సభ పక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు

**టీ మీడియా, ఫిబ్రవరి 1, న్యూఢిల్లీ :** ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తి నీరాస నిస్పృహ తో కూడి ఉందని భారత్ రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ నేత కె కేశవరావు, లోక్ సభ పక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ఇక్కడ మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ ప్రసంగం సొంత డబ్బా లాగా ఉంది...అది చేశాం, ఇది చేశామని లేనిపోని గొప్పలు చెప్పే ప్రయత్నం చేశారన్నారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం రాజకీయ ప్రసంగాన్ని తలపించిందని, కానీ ఏ వర్గాన్ని సంతృప్తి పర్చలేకపోయిందని అన్నారు. నిర్మల సీతారామన్ ఆశలు రేకెత్తించే బడ్జెట్ పెడుతారనుకుంటే, గతంలో లాగే నిరాశ ల్లోకి నెట్టేసే బడ్జెట్ పెట్టారని పేర్కొన్నారు. ఒక్క కొత్త సంక్షేమ పథకం గురించి కూడా బడ్జెట్ లో ప్రస్తావన చేయలేదని, దేశంలో ద్రవ్యోల్బనం, నిరుద్యోగం పతాక స్థాయికి చేరుకున్నాయని, నియంత్రణ చేసే దిశగా బడ్జెట్ లో ఎలాంటి ప్రస్తావన లేదని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే ప్రణాళిక లేదని, ఉద్యోగాల ప్రస్తావన లేదని, రైతులు, వ్యవసాయం కు ఉపయోగ పడే విషయాలు లేవని అన్నారు. మధ్యంతర బడ్జెట్ లో సామాన్యులకు, ఉద్యోగులకు ఎలాంటి ఊరట లేదు. పన్నుల విషయం ఎలాంటి మార్పు లేదనీ చెప్పి అన్ని వర్గాల వారిని ఉసూరుమనిపించారని చెప్పారు. ఆదాయ పన్ను సంబంధించి స్టాండర్డ్ డిడక్షన్ సవరణ లేదని, ద్రవ్యోల్బణం పెరుగుదలకు అనుగుణంగా సవరణ చేస్తారని 5 ఏళ్ల నుండి ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని, ఈసారి కూడా వారికి తీవ్ర నిరాశే ఎదురైందని చెప్పారు. గత పది ఏళ్లల్లో ప్రత్యక్ష పనులు రాబడి మూడింతలు అయినట్లు స్వయంగా నిర్మల సీతారామన్ చెప్పారని, అలా వచ్చిన రాబడిని పేదల సంక్షేమం కోసం ఖర్చు చేసేందుకు మోడీ ప్రభుత్వం సుముఖంగా లేనట్టు కనిపిస్తున్నదని తెలిపారు. పిఎం కిసాన్ సాయం పెంచుతారని రైతులు అనుకున్నారు.. 5 ఏళ్ల క్రితం 2019 మధ్యంతర బడ్జెట్ లో మొదలు పెట్టారు.. అప్పటి నుండి 6 వేలు మాత్రమే ఇస్తున్నారు...రైతు ఖర్చులు పెరిగాయి.. పెట్టుబడి పెరిగింది... పెంచుతారని అనుకుంటే రైతులకు నిరాశే ఎదురైందని ధ్వజమెత్తారు. 2022-23 నాటికి రైతుల ఆదాయం డబుల్ చేస్తామని చెప్పారు. ఒక్క మాట కూడా ఈరోజు ప్రస్తావించలేదన్నారు. వ్యవసాయ రంగానికి తక్కువ కేటాయింపులు (1.27 లక్షల కోట్లు) చేసి, వ్యవసాయ రంగానికి, రైతులకు మొండి చేయి చూపారని విమర్శించారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని,. సామాన్యుడిపై భారం తగ్గించే ప్రయత్నం చేయలేదన్నారు. నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు...ఇప్పటికీ అమలు కాలేదు.. బడ్జెట్ ప్రసంగంలో ఆ ప్రయత్నం గురించి చెప్పలేదన్నారు.. ఆయిష్మాన్ భారత్ పథకం కింద అందించే కవరేజ్ 10 లక్షలకు పెంచుతారని పేదలు ఎదురు చూశారని, కానీ పెంచలేదన్నారు. ఎప్పటిలాగే తెలంగాణకు మరోసారి మొండి చేయి చూపారు...విభజన హామీల అమలు, హక్కుగా రావాల్సిన నిధుల గురించి ఎక్కడా ప్రస్తావన లేదన్నారు.

**మొత్తంగా ఎన్నికల వేళ ప్రచారం చేసుకునేందుకు బడ్జెట్ ప్రసంగాన్ని వాడుకున్నారు తప్ప, దేశ ప్రజల భవిష్యత్తుకు ఎలాంటి భరోసా లేదని కేశవరావు, నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.**


# సామాన్యులను వేధిస్తే వేటు తప్పదు..

## -అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్

2 లో

# కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్

- బి ఆర్ ఎస్ పరేషాన్
- సిరిసిల్ల పై ఫస్ట్ ఫోకస్




**టి మీడియా, ఫిబ్రవరి 1, రాజకీయ ప్రతినిధి :** చేరికలపైనా కాంగ్రెస్ దూకుడు పెంచింది. ముఖ్యంగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తోంది. అందులో భాగంగా బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంపై మొదట గురి పెట్టింది. సిరిసిల్ల వ్యవహారాలు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఇప్పటికే అయన సమక్షంలో పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉన్న సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు అధిష్టానం ఫోకస్ పెట్టింది. గత పదేళ్లుగా ఇక్కడ బీఆర్ఎస్ వరుసగా విజయాలు సాధిస్తూ బలోపేతం అయ్యింది. అంతేకాకుండా ఇక్కడి నుంచే కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన సొంత సెగ్మెంట్‌పైనే దెబ్బకొడితే.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం ఉంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్‌లో ఉన్న విభేదాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల పదహారు మంది కౌన్సిలర్లు క్యాంపుకి వెళ్ళారు. అయితే వారిని ఒప్పించి మళ్ళీ సిరిసిల్లకు తీసుకువచ్చారు కొంతమంది బీఆర్ఎస్ నేతలు. కానీ సిరిసిల్ల మున్సిపాలిటీలో అవిశ్వాసం భయం ఇంకా వీడలేదు. దీని వెనక కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన పొన్నం ప్రభాకర్‌కు ఈ సెగ్మెంట్ నేతలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ముందుగా సెకండ్ క్యాడర్ నేతలను కాంగ్రెస్ కండువా కప్పించే ప్రయత్నం చేస్తున్నారు. పొన్నం ప్రభాకర్ సమక్షంలో ముస్తాబాద్ జడ్పీటీసీతో పాటుగా పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మిగతా మండలాలకు సంబంధించిన నేతలతో కూడా పొన్నం సమావేశం నిర్వహిస్తున్నారు. కేటీఆర్‌ను టార్గెట్ చేస్తే బీఅర్ఎస్ పార్టీ బలహీనపడుతుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపైనా తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల హామీలను గాలికి వదిలేసి కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్‌ను నైతికంగా దెబ్బ తీయాలంటే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలోనే చేరికలను వేగవంతం చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీను విస్తరించడంలో దృష్టి పెట్టారు. భూ కబ్జాదారులు, ప్రభుత్వ భూములను అక్రమించిన వారిపైనా వెంటనే చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు అదేశాలు జారీ చేశారు. గతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలపైనా భూకబ్జా ఆరోపణలు వచ్చాయి. వీటిపైనా వెంటనే విచారణ చేపట్టాలని సమీక్ష సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అదే విధంగా కరీంనగర్‌లో భూఆక్రమణలకు పాల్పడిన కార్పొరేటర్‌లను అరెస్టు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. మొత్తానికి ఈ నెల రోజులలో సిరిసిల్లలో రాజకీయ పరిణామాలు వేగంగా మారనున్నాయి. పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని.. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించినా.. ముందుకు సాగాలని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛగా ఉన్నారని, గతంలో మంత్రి సిరిసిల్లకు వస్తే చాలామందిని అరెస్టు చేసేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు చూసి.. కొంతమంది బీఆర్ఎస్ నేతలు తమ పార్టీలోకి వస్తున్నారని చెబుతున్నారు.



## ఏం ఎల్ ఏ గా కేసీఆర్ ప్రమాణ స్వీకారం

**టి మీడియా, ఫిబ్రవరి 1, హైదరాబాద్ :** ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేశారు. గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేసీఆర్ గెలుపొందిన విషయం తెలిసిందే. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో కేసీఆర్ ప్రమాణం చేశారు. రెండు టర్మ్‌లు సీఎంగా తన మార్క్ చాటుకున్న కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేసీఆర్ గెలుపొందిన విషయం తెలిసిందే. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో కేసీఆర్ ప్రమాణం చేశారు. నేరుగా అసెంబ్లీకి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు కేసీఆర్. తుంటి ఎముకకు శస్త్ర చికిత్స కారణంగా అందరితో పాటు ప్రమాణస్వీకారం చేయలేకపోయారు గులాబీ అధినేత కేసీఆర్. కేసీఆర్ ప్రమాణస్వీకారం సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరిని ఆహ్వానించారు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. దీంతో నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

రెండు టర్మ్‌లు సీఎంగా తన మార్క్ చాటుకున్న కేసీఆర్..విపక్ష నేతగా తెలంగాణ మూడో అసెంబ్లీలో తొలిసారిగా అడుగుపెట్టారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న టైమ్‌లో కేసీఆర్ ఎర్రవల్లి కి చేరుకున్నారు. ఆ తరువాత ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఐతే బాత్రూంలో జారిపడి తుంటి ఎముకకు గాయం కావడంతో యశోదా హాస్పిటల్ చేరారు. సర్జరీ అనంతరం డిశ్చార్జ్ అయిన తరువాత హైదరాబాద్ నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు. వైద్యుల పర్యవేక్షణలో క్రమక్రమంగా కోలుకున్నారు. ఇటీవల ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు కేసీఆర్. లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. తెలంగాణ తరపున పార్లమెంట్‌లో గళమెత్తాలని దిశా నిర్దేశం చేశారు.

ఇక ఈ నెల 17న కేసీఆర్ బర్త్ డే. అదే రోజున కేసీఆర్ బీఆర్ఎస్ లోకసభ అభ్యర్థులను ప్రకటించే అవకాశం వుందని తెలుస్తోంది. ఇప్పటికే కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో లోక్‌సభ సెగ్మెంట్ల వారీగా సమీక్షలు నిర్వహించారు. అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాలు జరుగుతున్నాయి. ఇక కేసీఆర్ ఎంట్రీతో కారు మళ్లీ టాప్ గేర్‌లోకి రావడం ఖాయమంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు, క్యాడర్. కొత్త సర్కార్ కుదుటపడేదాక వంద రోజులు వెయిట్ చేయాలని తొలుత భావించింది బీఆర్ఎస్. కానీ పార్లమెంట్ ఎన్నికల క్రమంలో 50 రోజులకే కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య విమర్శల వాడివేడి జోరందుకుంది. సారు..కారు ..పదహారు నినాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది బీఆర్ఎస్. తెలంగాణ దళం ..బలం తామేనంటూ లోక్‌సభ ఎన్నికలపై పూర్తిస్తాయిలో దృష్టిసారించింది. ఇన్ని రోజులు ఒక లెక్క.. ఇప్పుడు మరో లెక్క. కేసీఆర్ ఎంట్రీతో కథ మరో లెవల్ ఉంటుందంటున్నాయి బీఆర్ఎస్ శ్రేణులు. అసెంబ్లీలో విపక్ష నేతగా బాధ్యతలు.. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో కేసీఆర్ ఇక పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి సారిస్తారంటున్నారు. కరీంనగర్ కేంద్రంగా ఆయన పొలిటికల్ యాక్టివిటీ వుండబోతుందనే ప్రచారం జరుగుతోంది.

## ఎస్సై, ఏ ఎస్ఐ కి సన్మానం




**టీ మీడియా, ఫిబ్రవరి 1, పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న ఎస్సై వెంకట కృష్ణ, ఏఎస్ఐ శ్రీనివాసరావు లు జనవరి 26 గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ అవార్డులు తీసుకున్న సందర్భంగా జూలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి, హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల్లో స్నేహభావంతో ఫ్రెండ్లీ పోలీస్ అనే విధి విధానాలకు అనుకూలంగా పనిచేసిన ఎస్సై, ఏఎస్ఐ లను ఘనంగా సన్మానం చేసుకోవడం చాలా సంతోషంగాఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్,మాజీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోరెపు సంపత్, దాడి కుమార్ ఏలిగేడు మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ఎలిగేడు ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, కొట్టే సంజీవ్, కన్నం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## భూదాత "నల్ల" ను సన్మానించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు



**టీ మీడియా, ఫిబ్రవరి 1, పెద్దపల్లి :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తలపెట్టిన ప్రతి గ్రామానికి వైకుంఠ ధామం ఉండాలి అనే ఆలోచనలో బాగంగా పెద్దపెల్లి జిల్లా జూలపల్లి లో వైకుంఠ ధామం నిర్మించడానికి ప్రభుత్వ స్థలం లేకపోగా 14 గుంటల భూమిని కొనుగోలు చేసి వైకుంఠ ధామం నిర్మాణం కోసం జూలపల్లి గ్రామ పంచాయతీకి బహుమతి గా అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి కి సర్పంచ్ నర్సింగ్ యాదవ్ మరియు పాలకవర్గ సభ్యులు శాలువా, గజమాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, గ్రామ పంచాయితీ సెక్రటరీ, సిబ్బంది, అంగన్ వాడి టిచర్స్, ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ



**టీ మీడియా, ఫిబ్రవరి 1, మహానంది:** మహానంది మండల వ్యాప్తంగా వైఎస్సార్ భరోసా పెన్షన్ కానుకను వేకువజామున నుంచే గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. గురువారం మహానంది మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 6 గంటలనుంచే గడపగడపకు పింఛన్ పంపిణీ మొదలైంది. లబ్ధిదారులు పింఛన్ల కోసం పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా వలంటీర్లు ఇంటి వద్దకు చేరుకుని పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.

## మహానందిలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పూజలు



**టీ మీడియా, ఫిబ్రవరి 1,మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో గురువారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి,ఏఈఓ మధు స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారికి అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## రామగుండం ఇంచార్జ్ సిపి గా తరుణ్ జోషి




**టీ మీడియా, ఫిబ్రవరి 1, పెద్దపల్లి.** మల్టీ జోన్ వన్ ఐజి తరుణ్ జోషి రామగుండం పోలీస్ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర డిజిపి రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సిపి రేమ రాజేశ్వ రిని ఉమెన్ సేఫ్టీ డి ఐ జి గా బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు



## విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**టీ మీడియా, ఫిబ్రవరి 1, గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గం లోని పలు డివిజన్ లలో పక్షవాతం బారిన పడి నడవలేని స్థితిలో ఇంటికే పరిమితమైన 1,23,29,40, డివిజన్లలోని పలు అస్వస్థతో సతమతమవుతున్న వారికి విహెచ్ఆర్ ఫౌండేషన్ రామగుండం టీం ఆధ్వర్యంలో గురువారం 25 కిలోల రైస్ బ్యాగ్,నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వ్యాళ్ళ రాంరెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# సామాన్యులను వేధిస్తే వేటు తప్పదు..

### -అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్



**టీ మీడియా, ఫిబ్రవరి 1, హైదరబాద్:** ప్రజలను ఇబ్బంది పెట్టి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే అధికారులపై కఠినంగా ఉంటామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అధికారులు తమకు తోచినట్లుగా సొంత నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదని అన్నారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులకు సంబంధించిన వ్యవసాయ కనెక్షన్లపై తనిఖీలు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సచివాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల సమీక్ష జరుగుతుండగా ఈ అంశం చర్చకు వచ్చింది. రైతుల వ్యవసాయ కనెక్షన్లపై సర్వే చేయాలని చెప్పిందెవరు..? తనిఖీ చేయాలని ఆర్డర్లు ఇచ్చింది ఎవరు? అని సమీక్షలో ఉన్న ట్రాన్స్ కో సీఎండీ రిజ్వీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నారా? లేదా? అని ఆరా తీశారు. సమావేశంలోనే ఉన్న ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పందించి.. రైతుల కరెంట్ కనెక్షన్ల తనిఖీ, సర్వే చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని సీఎంకు వివరించారు.శాఖాపరమైన నిర్ణయమేదీ లేకుండానే డిస్కం డైరెక్టర్ (ఆపరేషన్స్) జె.శ్రీనివాసరెడ్డి సొంతంగా ఆదేశాలు ఇచ్చాడని, ఆయన ఆదేశాల మేరకు అక్కడున్న ఎస్ఈ ఎన్ఎస్ఆర్ మూర్తి ఈ చర్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలోనే డైరెక్టర్ శ్రీనివాసరెడ్డిని విధుల నుంచి తొలగించామని, ఎస్ఈని అక్కడి నుంచి బదిలీ చేశామని ఉప ముఖ్యమంత్రి జరిగిన సంఘటనను మొత్తం వివరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ప్రయత్నిస్తే ఇలాంటి చర్యలు తప్పవని, తమకు తోచినట్లు సొంత నిర్ణయాలు తీసుకొని ఉద్యోగాలు పోగొట్టుకోవద్దని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.

# మోదీ ప్రభుత్వం చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది

### శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాక్రే



**టీ మీడియా, ఫిబ్రవరి 1, ముంబై:** మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాక్రే, కేంద్ర బడ్జెట్ పై స్పందించారు. మోదీ ప్రభుత్వం చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని విమర్శించారు. అలాగే దేశంలో పేదలు, మహిళలు, యువత, రైతులు ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు గ్రహించిందని ఎద్దేవా చేశారు. 'మోదీ ప్రభుత్వం తన చివరి బడ్జెట్‌ను సమర్పించింది. ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నా. ఎందుకంటే ఆమె చాలా భారమైన హృదయంతో చివరి బడ్జెట్‌ను సమర్పించారు' అని అన్నారు. కాగా, ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది కూడా కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడారు. మధ్యంతర బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం పేర్కొన్న సూక్తులు, పనుల మధ్య చాలా తేడా ఉందని తెలిపారు. 'చెప్పడానికి, చేయడానికి చాలా తేడా ఉంది. గత పదేళ్లుగా మనం చూస్తున్నది ఇదే. పేదలు, మహిళలు, యువతకు ఇందులో ఏమీ లేదు. సాధారణ ప్రజానీకం ఆశలపై నీళ్లు చల్లారు' అని అన్నారు.

# మేధావులు మౌనం విడాలి..

### -కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగింతపై హరీష్ రావు



**టీ మీడియా, ఫిబ్రవరి 1, హైదరాబాద్:**
ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణా బోర్డుకు అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయంపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గందరగోళంలో ఉందని విమర్శించారు. ప్రాజెక్టుల స్వాధీనం అంశానికి సంబంధించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పలుమార్లు ప్రస్తావించిన అంశాలనే పేర్కొంటూ 27వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందిని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణా బోర్డుకు అప్పగిస్తున్నట్లు రెండు రాష్ట్రాల ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు మీడియా ముందు ప్రకటించారన్నారని హరీష్ రావు తెలిపారు.సమావేశంలో అంగీకారం ప్రామాణికమా అని హరీష్ ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తప్పుదోవ పట్టిస్తోందని హరీష్ రావు తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల ఆపరేషన్ కృష్ణా బోర్డుకు ఇక నుంచి చుక్క నీరు తీసుకోవాలన్నా కృష్ణా బోర్డు అనుమతి తప్పనిసరి అవుతుందని హరీష్ అన్నారు. వేసవిలో నీరు అవసరం పడినపుడు తాగునీటి కోసం నీరు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉంటుందా.? అని హరీష్ ప్రశ్నించారు. జలవిద్యుత్ హౌస్‌ల గురించి చర్చ లేదని చెప్తున్నారు కానీ, నీరు లేకుండా విద్యుత్ ఎలా వస్తుందన్నారు.

బోర్డు అనుమతి లేకుండా విద్యుత్ ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించిన హరీష్ రావు.. బోర్డు అనుమతి లేనిది రాష్ట్ర ఇంజనీర్లు, అధికారులు కనీసం ప్రాజెక్టుల వద్దకు వెళ్ళే పరిస్థితి ఉండదన్నారు. మార్పు అంటే ఇదేనా, తెలంగాణ ప్రయోజనాలు, హక్కులు కేంద్రం, ఏపీ చేతిలో పెట్టడమా? అంటూ హరీష్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు కట్టబెట్టిన పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం తో పాటు రాష్ట్ర ప్రజలకు ఇచ్చే బహుమానం ఇదేనా అని హరీష్ ప్రశ్నించారు.

అందరితో చర్చిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇవాళ ఎలా అంగీకరించిందన్నారు. ఓ వైపు ప్రాజెక్టులు అప్పగించబోమని చెబుతూనే మరోవైపు సమావేశంలో అధికారులు అంగీకరించి వచ్చారు. ముఖ్యమంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు%ూ% ఇవాళ ఈఎన్సీ కృష్ణా బోర్డు మీటింగ్ కు వెళ్లి ప్రాజెక్టుల నిర్వహణ బోర్డుకు అప్పగించేందుకు అంగీకరించి వచ్చారు. 2021లో కేంద్రం గెజిట్ ఇచ్చి ఒత్తిడి తీసుకొచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు ఇచ్చేందుకు అంగీకరించలేదని హరీష్ రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా కాకముందే ప్రాజెక్టులు ఇచ్చేందుకు అంగీకరించారు%ూ% తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది ఎవరో%ూ% దీంతోనే స్పష్టం అవుతోందన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని విషయాలు అర్థం చేసుకోవాలని, రాజకీయాల కోసం కాకుండా.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవాలని, ఈ విషయమై మేధావులు మౌనం వీడాలని హరీష్ అన్నారు.

# శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణ బోర్డు కు

## సమావేశం లో ఏపి, తెలంగాణ అంగీకారం




**టీ మీడియా, ఫిబ్రవరి 1, హైదరబాద్:** శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణపై గురువారం జలసౌధాలో కృష్ణా బోర్డ్ మీటింగ్ జరిగింది. కృష్ణా నదిపై ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులు శ్రీశైలం నాగార్జునసాగర్ లను బోర్డుకు అప్పగింతపై ప్రధాన ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. బోర్డు నిర్వహణకు రెండు రాష్ట్రాల నుంచి కార్పస్ ఫండ్ నిధుల విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. ఇందులో భాగంగా.. కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల నిర్వహణకు ఏపీ, తెలంగాణ అంగీకారం తెలిపాయి.

బోర్డ్ సమావేశం అనంతరం ఏపీఈఎన్సీ నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపోనెంట్స్‌లో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్‌వి ఉన్నాయని, కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత పై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాల నుంచి ఉద్యోగుల కేటాయింపు ఉంటుందన్నారు. నీటి కేటాయింపులపై త్రిసభ్య కమిటీ దే తుది నిర్ణయం ఉంటుందని చెప్పుకొచ్చారు. లెఫ్ట్ మెన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీ, మార్చిలో రైట్ మెన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదలకు ఒప్పుకున్నారని తెలిపారు. ప్రాజెక్టుల ఆపరేషన్ కోసం తెలంగాణ ఒప్పుకుందని నారాయణరెడ్డి తెలిపారు.ఇక తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ మాట్లాడుతూ.. ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ ఇచ్చామని, పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలంగాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుంది. ఇకపై ప్రాజెక్టులన్నీ బోర్డు పరిధిలో నడుస్తాయన్నారు. తమ డిమాండ్స్ అన్ని కేంద్రానికి లేఖలు రాశామని, కేంద్రం నుంచి ఎలాంటి నిర్ణయం రాలేదని చెప్పుకొచ్చారు. నీటి%దీ% వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుందని, ప్రాజెక్టుల వద్ద భద్రత పరిస్థితిని బట్టి బోర్డు కనుసన్నల్లో జరుగుతుందని మురళీధర్ చెప్పుకొచ్చారు.

# శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయండి

### - ఉద్యమాలు చేయడానికి హిందు వాహిని సిద్ధంగా ఉంది

### - హిందూవాహిని సాయి హిందూ డిమాండ్



**టీ మీడియా, ఫిబ్రవరి 1, పెద్దపల్లి :** వీరోచిత పోరాటాలతో యువతలో ధీరత్వాన్ని నింపిన చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని హిందూవాహిని జిల్లా సహ సం యోజక్ ఉయ్యంకర్ సాయికుమార్ జిల్లా కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ ని కోరడం జరిగిందిఅన్నారు.ఈ మేరకు వినతిపత్రాన్ని ఏవో కి అందించారు. అనతరం సాయి మాట్లాడుతూ, ఇస్లాం రాజులు భారత దేశంపై దండెత్తి హిందువులను ఊచకోత కోస్తూ, హిందో దేవాలయాలను ధ్వంసం చేస్తున్న సమయంలో తల్లి జిజియా భాయి ఆదేశాల మేరకు ధర్మ సంస్థాపన కొరకు మొఘల్ రాజులను మట్టికరిపించిన యోధుడని కొనియాడారు. అలాంటి వీరుని విగ్రహం ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. చాలాకాలంగా స్థానిక ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించినా ఫలితం ఉండటం లేదని అన్నారు. అధికారులు స్పందించి జిల్లా కేంద్రంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కలెక్టర్ ని విన్నవించుకున్నాం. ఈ కార్యక్రమంలో హిందు వాహిని పెద్దపల్లి నగర సంయోజక్ పూసాల శ్యాంసుందర్ ,వెంకట సాయి, రాకేష్, శ్రవణ్,పవన్, విజయ్, అజయ్ , సందీప్,తదితరులు ఉన్నారు.

# పేదలకు అందని కేంద్ర ప్రభుత్వ పథకాలు

### - ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రటరీ కడారి సునీల్



**టీ మీడియా, ఫిబ్రవరి 1, పెద్దపల్లి:** 2024౹2025 పార్లమెంట్లో ఈరోజు ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పూర్తిగా పార్లమెంటు ఎన్నికల్లో మళ్ళీ అధికారంలోకి వచ్చే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్టుందని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పథకాలుపేదల రైతుల అట్టడుగు.బడుగు బలహీన వర్గాలకు దేశంలో ఉన్న లక్షలాదిమంది ఆ సంఘటిత కార్మికులకి అందని ద్రాక్ష లాగే బడ్జెట్ అంకెల గారడి ఫైళ్లకు పేపర్లు అక్షరాలలో మాత్రమే కనిపిస్తుందని ఇది మాయల మరాఠీ బడ్జెట్ అని ఏఐటీయూసీ భావిస్తుందని ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ అన్నారు. అంగన్వాడీలను, ఆశ వర్కర్లను,మధ్యాహ్నం భోజనము, మిడ్డే మిల్స్ వర్కర్ర్లు,స్కీమ్ వర్కర్స్ అందరిని రెగ్యులరైజ్ చేయకపోవడం విచారకరమన్నారు. పండించిన రైతుల పంటలకు కనీస మద్దతు ధర గిట్టుబాటు ధర రైతులు ఆశించిన మేరకు పెంచకపోవడం. దారుణమన్నారు. ఎరువులు పెస్టిసైడ్ పురుగు మందుల ధరల నియంత్రణలో అలాగే విద్య వైద్యం బడ్జెట్లో ఎలాంటి మార్పు లేదన్నారు. లక్షల కోట్లు కార్పొరేట్ శక్తులకు రుణమాఫీ చేసి వారి భారాన్ని పేదల మీద రుద్దారన్నారు.గ్లోబల్ స్కీం పేరుతో దేశవ్యాప్తంగా మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైంది అన్నారు. జిఎస్టి పేరుతో పేదల మధ్య తరగతి జేబులకు చిల్లులు.పూర్తిగా పార్లమెంటు ఎన్నికల్లో మళ్ళీ అధికారంలోకి రావడానికి బిజెపి చేసిన అంకెల గారడితో మాయల మరాఠీ 2024-2025బడ్జెట్ గా ఏఐటియుసి అభివర్ణిస్తుందన్నారు.



## శ్రీశైలం దివ్యక్షేత్రాన్ని దర్శించుకున్న నారా లోకేష్ దంపతులు

**టీ మీడియా, ఫిబ్రవరి 1, శ్రీశైలం :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం నంద్యాల జిల్లా శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్స్ ను కర్నూలు జిల్లా సున్నిపెంట హెలిప్యాడ్‌వద్ద మాజీ మంత్రి భూమ అఖిలప్రియ, టీడీపీ నాయకులు ఎన్ఎండీ ఫరూక్ రాజశేఖర్‌రెడ్డి , జనసేన నాయకులు స్వాగతం పలికారు. ముందుగా సాక్షి గణపతిని దర్శించుకున్న అనంతరం శ్రీశైలం ఆలయంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం , అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వారికి వేదాశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు.

## ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ అందర్నీ జైలుకు పంపుతోంది

### - పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ





**టీ మీడియా, ఫిబ్రవరి 1, సంతిపుర్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు విపక్ష నేతల్ని అందర్నీ బీజేపీ జైలుకు పంపుతోందని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ విమర్శించారు. ఓ భూకుంభకోణం కేసులో బుధవారం జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ అంశంపై ఆమె స్పందించారు. నదియా జిల్లాలోని సంతిపుర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఒకవేళ తనను కూడా బీజేపీ జైలుకు పంపిస్తే, తాను జైలు నుంచి మళ్లీ తిరిగి వస్తానని అన్నారు. కేవలం ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ ప్రతి ఒక విపక్ష నేతను జైలుకు పంపుతోందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జతకట్టాలని తమకు ఉందని, కానీ ఆ పార్టీ తమ ప్రతిపాదనను తిరస్కరించినట్లు సీఎం దీదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీపీఎంతో చేతులు కలిపిందని, ఇది బీజేపీ విజయానికి తోడ్పడుతుందని ఆమె ఆరోపించారు.

## నిరుపయోగ బడ్జెట్.. ఇది ప్రజల కోసం కాదు

### - సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్



**టీ మీడియా, ఫిబ్రవరి 1, న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ పెదవి విరిచారు. ఇది నిరుపయోగ బడ్జెట్ అని, ప్రజల కోసం కాదని విమర్శించారు. 'ఏ బడ్జెట్ అయినా అభివృద్ధి కోసం కాకపోతే, ఏ అభివృద్ధి అయినా ప్రజల కోసం కాకపోతే, అది పనికిరానిది. బీజేపీ ప్రభుత్వం దశాబ్దం పాటు ప్రజావ్యతిరేక బడ్జెట్‌లను పూర్తి చేసి సిగ్గుమాలిన రికార్డ్ సృష్టించింది. ఈ రికార్డ్ ఎప్పటికీ బ్రేక్ కాదు. ఎందుకంటే సానుకూల ప్రభుత్వం రావడానికి ఇప్పుడు సమయం ఆసన్నమైంది' అని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో హిందీలో పోస్ట్ చేశారు. కాగా, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా కూడా కేంద్ర బడ్జెట్‌పై స్పందించారు. అసలు బడ్జెట్ జూలైలో వస్తుందని తెలిపారు. అప్పుడు ప్రజలు ప్రయోజనం పొందుతారని, పర్యాటకం పెరుగుతుందని, పరిశ్రమలు కూడా పెరుగుతాయని, దేశం పురోగమిస్తుందని అన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదు

### మంత్రి సీతక్క

**టీ మీడియా, ఫిబ్రవరి 1, మంచిర్యాల:** బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని%ూ% వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు కనీసం మంచి నీరూ అందించలేదని మంత్రి సీతక్క మండిపడ్డారు. రెండు పంటలకు సాగునీరు అందించే ప్రాజెక్టులు కూడా ఇక్కడ లేవన్నారు. ఉమ్మడి జిల్లా సమస్యలను ముఖ్యమంత్రి దఅష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తే గులాబీ నేతలు సహించలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో నిర్వహించే సీఎం బహిరంగ సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆదివాసి బిడ్డనైన తనకు ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా బాధ్యతలు ఇవ్వడం అదఅష్టమన్న ఆమె%ూ% ఈ ప్రాంతాన్ని అభివఅద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

### దేశాభివృద్ధికి కొనసాగింపునకు

# ఆత్మవిశ్వాసాన్నిచ్చిన బడ్జెట్

**- ప్రధాని మోడీ**




**టీ మీడియా, ఫిబ్రవరి 1, న్యూఢిల్లీ :** దేశాభివృద్ధి కొనసాగింపునకు ఈ బడ్జెట్ ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై స్పందించారు. వికసిత్ భారత్‌కు మూలస్తంభాలైన పేదలు, యువత, మహిళలు, అన్నదాతల సాధికారతకు ఈ బడ్జెట్ కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు ఈ బడ్జెట్ గ్యారెంటీ అని కొనియాడారు. ద్రవ్యలోటును అదుపులో ఉంచుతూనే మూలధన వ్యయం రూ.11,11,111 కోట్లకు చేరుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ దిశగా రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. పరిశోధన, ఆవిష్కరణల కోసం రూ. 1 లక్ష కోట్ల నిధిని ఏర్పాటు చేయడం, స్టార్టప్‌లకు పన్ను మినహాయింపును పెంచడం జరిగిందన్నారు.ఈ బడ్జెట్ నిర్ణయాలు 21వ శతాబ్దపు అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా యువతకు ఎన్నో కొత్త కొత్త ఉపాధి అవకాశాల కల్పనకు దారితీస్తాయని పేర్కొన్నారు. యువత ఆకాంక్షలను బడ్జెట్ ప్రతిబింబిస్తోందన్నారు.లోక్‌సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీ సర్కార్ చిట్ట చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. దేశ ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగిందని అన్నారు. గడిచిన పదేళ్లలో మహిళల సాధికారత పెరిగిందన్నారు. ట్రిపుల్ తలాక్‌ను చట్టరీత్యా నేరం చేశామన్నారు. ప్రభుత్వ స్కీమ్ కింద 70 శాతం మంది మహిళలకు ఇండ్లు అందజేసినట్లు చెప్పారు. అన్ని రకాల మౌలిక సదుపాయాల్ని రికార్డు సమయంలో క్రియేట్ చేస్తున్నట్లు తెలిపారు. భారత అభివృద్ధిలో దేశంలోని అన్ని ప్రాంతాలు భాగస్వామ్యం అవుతున్నాయన్నారు. వన్ నేషన్ వన్ మార్కెట్ వల్ల ద్రవ్యోల్బణం అదుపులో ఉందన్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం మహిళల సంఖ్య పెరిగిందన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ఆమె వెల్లడించారు.



## సుప్రీంకోర్టును ఆశ్రయించిన సోరెన్

**టీ మీడియా, ఫిబ్రవరి 1, రాంచీ :** భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఝార్కండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన అరెస్టును సవాలు చేస్తూ గురువారం ఆయన పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం కోర్టు విచారణ జరపనుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట హేమంత్ సోరెన్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఎ.ఎం. సింఘ్వీలు వాదనలు వినిపించారు. సిట్టింగ్ ముఖ్యమంత్రుల అరెస్టులు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తాయని అన్నారు. సోరెన్ అరెస్టుతో ఈడి అధికారాల దుర్వినియోగాన్ని అధికార పిఎంఎల్ఎ సెక్షన్ 19 (అరెస్ట్ విధానం) వాస్తవ ఉద్దేశంపై నెలకొన్న అస్పష్టతను మరోసారి హైలెట్ చేసిందని సిబల్ కోర్టుకు తెలిపారు. వాస్తవానికి సెక్షన్ 19 దర్యాప్తు సంస్థ అరెస్టుకు గల కారణాల గురించి నిందితులకు సమాచారం అందించాలని మాత్రమే చెప్పిందని అన్నారు. సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం.. ఈడి నిందితుడికి సహేతుకమైన వ్యవధి అంటే అరెస్టు చేసిన 24 గంటలలోపు మాత్రమె అతని అరెస్టుకు సంబంధించిన వ్రాతపూర్వక కాపీని అందించాలని పేర్కొంది. హేమంత్ సోరెన్ ఇప్పటికే ఝార?ండ్ హైకోర్టును ఆశ్రయించారని సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా కోర్టుకు తెలిపారు. ఫిబ్రవరి 1న విచారణ జరగాల్సి వుందని అన్నారు.ఫిబ్రవరి 2న తగిన ధర్మానం ఎదుట కేసును జాబితా చేసే అంశాన్ని పరిశీలించేందుకు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ అంగీకరించారు.



## ద్రవ్యలోటు ఆందోళనకరం : కాంగ్రెస్

**టీ మీడియా, ఫిబ్రవరి 1, న్యూఢిల్లీ :** ఆర్థిక లోటు అత్యంత ఆందోళనకరంగా ఉందని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. పార్లమెంట్‌లో గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై కాంగ్రెస్ నేతలు స్పందించారు. 'అత్యంత ఆందోళన కలిగించే విషయం పెరుగుతున్న ద్రవ్య లోటు. ఎందుకంటే ఆర్థిక మంత్రి సమర్పించిన సంఖ్యలు ఈ సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో 18 లక్షల కోట్లకు పైగా నిధులు ఇవ్వని వాటిగా చూపిస్తున్నాయి. ఈ సంఖ్య మరింత పెరుగనున్నది' అని కాంగ్రెస్ నేత మనీష్ తివారీ పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి కార్యక్రమంలో బిజెపి ప్రభుత్వాన్ని ప్రశంసించే రాజకీయ ప్రకటన మాదిరిగా మధ్యంతర బడ్జెట్ ప్రసంగం ఉందని మరో కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ విమర్శించారు. సామాన్యులకు, రైతులకు, యువతకు ఎలాంటి ప్రయోజనం కలిగించ లేదన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు సాధారణ ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగించడానికి అవసరమైన నిధులు ఉండేలా చూసుకోవడానికి కేవలం పరిపాలనాపరమైన కసరత్తు మాత్రమే మధ్యంతర బడ్జెట్ అని కాంగ్రెస్ ఎంపి కార్తి చిదంబరం వ్యాఖ్యానించారు.



## టీటీడీ హుండీ ఆదాయం రూ. 4.64 కోట్లు

**టీ మీడియా, ఫిబ్రవరి 1, తిరుమల :** టీటీడీకి వివిధ కానుకల ద్వారా రూ. 4.64కోట్ల హుండీ ఆదాయం సమకూరింది. తిరుమలలో భక్తుల రాకతో రెండు కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. స్వామివారిని 64,635 మంది దర్శించుకోగా 19,553 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు తమ మొక్కుల ద్వారా హుండీలో వేసిన కానుకల వల్ల టీటీడీకి రూ. 4.64 కోట్లు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. అలాగే డయల్ యువర్ ఈవో కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా తెలుపవచ్చని అన్నారు. భక్తులు 0877-2263261 అనే నంబర్‌కు ఫోన్ చేయవచ్చని సూచించారు.

### నిర్మలమ్మ బడ్జెట్‌లో

# ఆదాయపన్ను వర్గాలకు లభించని ఊరట..

**-స్లాబ్‌లు యధాతథం**




**టి మీడియా, ఫిబ్రవరి 1, న్యూఢిల్లీ :**
వచ్చే 5 ఏళ్లు అభివృద్ధికి స్వర్ణయుగం కానుందని.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టారు. అయితే, ఎంతో ఆశగా ఎదురుచూసిన ఆదాయపన్ను వర్గాలకు ఈ బడ్జెట్ లో ఊరట లభించలేదు.వచ్చే 5 ఏళ్లు అభివృద్ధికి స్వర్ణయుగం కానుందని.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టారు. అయితే, ఎంతో ఆశగా ఎదురుచూసిన ఆదాయపన్ను వర్గాలకు ఈ బడ్జెట్ లో ఊరట లభించలేదు. పన్ను స్లాబుల్లో ఎలాంటి మార్పులేదని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. రూ. 7లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్నులేదని నిర్మలా సీతారామన్ తెలిపారు. గతంలో ఎలాంటి పన్నుల స్లాబులు ఉన్నాయో.. వాటినే అమలు చేయనున్నారు. ప్రత్యేక్ష, పరోక్ష పన్నుల్లో ఎలాంటి మార్పులు చేయలేదు.
ప్రత్యక్ష పన్నుల వసూళ్లు మూడు రెట్లు పెరిగాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. పన్ను చెల్లింపుదారుల సొమ్మును దేశాభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు.
కొత్త ఆదాయపు పన్ను స్లాబ్ లు.. ఇలా..
రూ.3-6 లక్షల మధ్య ఆదాయంపై 5 శాతం పన్ను విధించబడుతుంది (సెక్షన్ 87%ూ% కింద పన్ను రాయితీ అందుబాటులో ఉంది)
రూ. 6-9 లక్షల మధ్య ఆదాయంపై 10 శాతం పన్ను విధించబడుతుంది ( రూ. 7 లక్షల వరకు ఆదాయంపై సెక్షన్ 87%ూ% కింద పన్ను రాయితీ అందుబాటులో ఉంది)
రూ. 9-12 లక్షల మధ్య ఆదాయానికి 15 శాతం
రూ. 12-15 లక్షల మధ్య ఆదాయానికి 20 శాతం
రూ.15 లక్షలు.. అంతకంటే ఎక్కువ ఆదాయం ఉంటే 30 శాతం పన్ను విధించనున్నారు.
కొత్త పన్ను విధానంలో పన్ను రేట్లు అన్ని వర్గాల వ్యక్తులకు, సీనియర్ సిటిజన్‌లు, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు ఒకే విధంగా ఉంటాయి.
పాత పన్ను స్లాబ్‌లు
పాత పన్ను విధానంలో రూ. 2.5 వరకు ఆదాయం పన్ను నుండి మినహాయించబడింది.
రూ. 2.5 నుండి రూ. 5 లక్షల మధ్య ఆదాయం పాత పన్ను విధానంలో 5 శాతం చొప్పున పన్ను విధించబడుతుంది.
వ్యక్తిగత ఆదాయం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పాత పాలనలో 20 శాతం చొప్పున పన్ను విధించబడుతుంది.
పాత విధానంలో రూ. 10 లక్షలకు పైబడిన వ్యక్తిగత ఆదాయంపై 30 శాతం పన్ను విధించబడుతుంది.
పాత పన్ను విధానంలో, ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి 60 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్‌లకు రూ. 3 లక్షల వరకు ఉంటుంది. కానీ 80 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి, 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్‌లకు ? 5 లక్షల వరకు ఉంటుంది.

## నా గెలుపులో సిపిఐ పాత్ర ప్రశంసనీయం

**- ఇంద్రవెల్లిలో మరో రెండు గ్యారెంటీలు**

**-కృతజ్ఞత సభలో మంత్రి పొంగులేటిలి**




**టీ మీడియా, ఫిబ్రవరి 1,ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)తో పొత్తు ఒక శాసన సభ ఎన్నికలకు మాత్రమే పరిమితం కాదని మున్ముందు కూడా తమ పొత్తు కొనసాగుతుందని రాష్ట్ర ప్రజల రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ అనుబంధం పార్లమెంటు ఎన్నికలే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర ఎన్నికల్లో కొనసాగుతుందన్నారు. గురువారం గడచిన శాసన సభ ఎన్నికల్లో గెలుపు కోసం పనిచేసిన సిపిఐ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపేందుకు సిపిఐ జిల్లా కార్యాలయంకు పొంగులేటి వెళ్లారు. పేరు పేరున ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా నిరంకుశ పాలనను అంతం చేసేందుకు సిపిఐ త్యాగ పూరిత వైఖరి అవలంభించిందన్నారు. ఒక సీటుకే పరిమితమై విశాల దృక్పథంతో ఆలోచన చేసిందని పొంగులేటి తెలిపారు. ప్రతి నియోజక వర్గంలోను నిబద్ధతతో సిపిఐ కార్యకర్తలు పని చేశారని తనకు రికార్డు స్థాయి మెజార్టీని అందించేందుకు విశ్రామించకుండా సిపిఐ కార్యకర్తలు పని చేశారని పొంగులేటి తెలిపారు. అవగాహనతో అన్ని ఎన్నికల్లో పనిచేసి మిత్ర బంధాన్ని కొనసాగిస్తామని అదే సమయంలో రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చే దిశగా పయనిస్తామన్నారు. పొత్తులో భాగంగా సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మంచి మెజార్టీతో గెలవడం శుభసూచికమన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు. ఇంద్రవెల్లిలో శుక్రవారం జరిగే సభలో మరో రెండు గ్యారెంటీలను అమలు చేస్తామని పొంగులేటి సూచన ప్రాయంగా తెలిపారు. నా పరిధిలో ప్రతి సిపిఐ కార్యకర్తకు తప్పక సాయం చేస్తానని కొన్ని సందర్భాలలో మేలు చేయలేకపోయినా ఎట్టి పరిస్థితుల్లోనూ కీడు చేయబోనని పొంగులేటి స్పష్టం చేశారు. సిపిఐ కార్యకర్తలు చూపిన ఆత్మీయతను నిలబెట్టుకుంటానన్నారు. మంత్రి పొంగులేటిని సిపిఐ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావిద్, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, శివరామకృష్ణ, పుచ్చకాయల కమలాకర్, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిగా డీపీఓ రాజీవ్ కుమార్

**మూడు పంచాయితీలకు ఒక్కొ ప్రత్యేక అధికారి**

**టీ మీడియా, ఫిబ్రవరి 1,అశ్వారావుపేట:**



స్థానిక పాలక వర్గాల పాలనా కాలం మంగళవారం తో ముగియడంతో ప్రభుత్వం పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. మేజర్ పంచాయితీలకు జిల్లా స్థాయి అధికారులను,ఓ మోస్తరు జనాభా ఉన్న పంచాయితీలకు డివిజన్ స్థాయి అధికారులను,చిన్న పంచాయితీలకు మండల స్థాయి అధికారులను నియమించింది.అశ్వారావుపేట మండలంలో మొత్తం 30 పంచాయితీలకు గాను మూడు పంచాయితీలకు ఒక్కో అధికారిని కేటాయించారు.నియోజక వర్గం కేంద్రం,మండల కేంద్రం అయిన మేజర్ పంచాయితీకి జిల్లా పంచాయితీ అధికారి రాజీవ్ కుమార్ ను నియమించారు.ఐటిడిఎ డీ ఈ ఎం.రామిరెడ్డి అనంతారం,గాండ్ల గూడెం,మల్లాయిగూడెం లకు ప్రత్యేక అధికారిగా వ్యవహరించనున్నారు.ఎఫ్ ఆర్ ఓ మురళి కి వేదాంతపురం,రామన్నగూడెం కేటాయించారు.తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ కు పేరాయిగూడెం,నారంవారిగూడెం కాలనీ,ఎం.పి.డీ.ఒ శ్రీనివాసరావు కు వినాయకపురం,కొత్త మామిళ్ళ వారి గూడెం,ఊట్లపల్లి,ఎం.పి.ఓ పి.సీతారామరాజు కు ఆసుపాక,నారాయణపురం,నారంవారిగూడెం,డి టి రేనా సుచిత్ర కు గుర్రాల చెరువు,పాత అల్లి గూడెం,వ్యవసాయాధికారి వై.నవీన్ కు బచ్చు వారి గూడెం,గుమ్మడవల్లి,కోయ రంగాపురం,మిషన్ భగీరథ ఇంట్రా ఎ.ఇ లక్ష్మి కి అచ్యుతాపురం,మద్దికొండ,ఐ బి ఎ.ఇ కె ఎన్ బి క్రిష్ణ కు పాత రెడ్డిగూడెం,తిరుమలకుంట,ఉద్యాన శాఖ అధికారి సందీప్ కు కన్నాయిగూడెం,కావడి గుండ్ల,నయాబ్ తహశీల్దార్ సి.హెచ్ రామక్రిష్ణ కు జమ్మిగూడెం,కేసప్పగూడెం,పశుసంవర్ధక శాఖ వైద్యురాలు స్వప్న కు మొద్దులు మడ,నందిపాడు,దిబ్బ గూడెం పంచాయితీలు కేటాయిస్తూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు.

## పి.ఓ.ఎస్.హెచ్ యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కల్గి ఉండాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**




**టీ మీడియా, ఫిబ్రవరి 1, పెద్దపల్లి :** పి.ఓ.ఎస్.హెచ్. యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కల్గి ఉండాలని, పనిచేసే ప్రదేశాలలో వేధింపులకు గురైతే వెంటనే మహిళా వేధింపుల నిరోధక కమిటీకు ఫిర్యాదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పి.ఓ.ఎస్.హెచ్. యాక్ట్ పట్ల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ,మహిళా సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని, మహిళలకు పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు కమిటీలు ఉన్నాయని, మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల నివారణ కోసం 10 మంది కంటే అధికంగా మహిళలు పని చేసే చోట ఇంటర్నల్ కమిటీ లను ఏర్పాటు చేయాలని పి.ఓ.ఎస్.హెచ్. 2013 చట్టం నిర్దేశించిందని, ఆ చట్టం ప్రకారం పది మంది కంటే తక్కువ మహిళా ఉద్యోగులు ఉన్న వారి కోసం లోకల్ ఫిర్యాదు కమిటీ ఉంటుందని అన్నారు. మహిళల సంరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీం బృందాలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని, ఫిర్యాదు చేసే మహిళల వివరాలు గోప్యంగా ఉంచుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని, మహిళలపై వేధింపుల నివారణ కోసం సఖి కేంద్రాల ద్వారా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ శాఖ సి.ఐ. క్రిష్ణ మాట్లాడుతూ.. షీ టీం ద్వారా మహిళలు చేసే ఫిర్యాదుల వివరాలు బయటకి చెప్పమని, మహిళలు పోలీస్ స్టేషన్ కు రావాల్సిన అవసరం కూడా ఉండదని , తమ ఫిర్యాదును సెల్ నంబర్ 6303923700 కు పంపాలని తెలిపారు. ప్రస్తుతం అధికంగా యువతులు ప్రేమ వలలో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సామాజిక మాధ్యమాల్లో తమ వివరాలను ప్రైవసీ లో పెట్టుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఆన్ లైన్ లో అపరిచితులతో పరిచయాలు పెంచు కోవద్దని, అనవసరపు లింకులు ఓపెన్ చేయవద్దని, ఆన్ లైన్ లో డబ్బు నష్టపోతే వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఎస్ఐ లు రాజేంద్ర ప్రసాద్, శివాని, జిల్లా కోఆర్డినేటర్ దయ అరుణ, జెండర్ స్పెషలిస్టులు సుచరిత, స్వప్న, ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పక్కా కార్యాచరణతో కుష్టు వ్యాధి నియంత్రణకు చర్యలు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**టీ మీడియా, ఫిబ్రవరి 1, పెద్దపల్లి :** పక్కా కార్యాచరణతో పనిచేస్తూ కుష్టువ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్టు వ్యాధి నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ మాట్లాడుతూ,జిల్లాలోని కుష్టు రోగుల నిర్ధారణ కోసం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహి స్తున్నామని, ప్రతి వైద్య బృందంలో ఒక ఆశ కార్యకర్త సభ్యులుగా ఉంటారని, 2,02,297 ఇండ్లలో గుర్తింపు క్యాంపెయిన్ జరుగుతుందని అలాగే వైద్య బృందాలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ఇంటింటికి తిరిగి ఇంటిలో ఉన్న సభ్యులందరినీ ఏమైనా స్పర్శ లేని (మొద్దు బారిన), రాగి రంగులో కనపడే మచ్చలు ఉన్నాయా అని పరిశీలించి, అనుమానిత లక్షణాలను గుర్తించిన వారి జాబితాను స్థానిక వైద్యాధికారికి సిఫార్సు చేస్తారని, స్థానిక వైద్యాధికారి వీరిని పరిశీలించి వారికి కుష్టు వ్యాధి సోకినది, లేనిది నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధిపై ప్రజలలో ఉన్న అపోహలను తొలగించేందుకు అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని, కుష్టు వ్యాధి నియంత్రణపై ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధి సోకిన వారికి ఉచితంగా ప్రభుత్వం నుండి మందులు అందిస్తామని, కుష్టు వ్యాధి లక్షణాలను తొందరగా నిర్ధారించుకొని మందులు వాడడం వలన పూర్తిగా కోలుకోవచ్చునని, వ్యాధిని సకాలంలో గుర్తించకుంటే అంగవైకల్యం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.

## ఆర్కే1ఎ లో సమ్మక్క, సారలమ్మ జాతర

**టీ మీడియా, ఫిబ్రవరి 1, రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ లోని ఆర్కే1ఎ సమ్మక్క, సారలమ్మ గద్దెల దగ్గర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే జాతర ఏర్పాట్లను మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.సమ్మక్క, సారక్క జాతర ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు ఆర్కే1ఎ సింగరేణి ప్రాంతంలో జాతరను నిర్వహించడానికి యాజమాన్యం ఏర్పాట్లు చేశారు. 21వ తేదీ న సారలమ్మను గద్దెకు తీసుకువస్తారు, 22వ తేదీన సమ్మక్కను గద్దెకు తీసుకురావడం జరుగుతుంది. 23వ తేదీన ప్రజలు మొక్కలు చెల్లించుకుని, 24వ తేదీన మళ్లీ తిరిగి వన ప్రవేశం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడకు పెద్ద సంఖ్యలో భక్తులు అందరూ వచ్చి అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి ఎం రాజేశ్వర్ రెడ్డి సెక్రటరీ అక్బర్ ఆలీ ఏజీఎం నాగరాజు పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఆర్కే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఆర్కే వన్ మేనేజర్ జయంత్, ఆర్కెపి సివిల్ డి.వై. ఎస్ శ్రీధర్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్స్ మేళ పోస్టర్ ఆవిష్కరణ

**- పోస్టర్ ఆవిష్కరించిన రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్**



**టీ మీడియా, ఫిబ్రవరి 1, గోదావరిఖని :** రామగుండం, అంతర్గాం,ఎఫ్ సి ఐ, ఎన్ టి పి సి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు గురువారం సాయంత్రం రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎన్టిపిసి ఎస్ఐ బి జీవన్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా,రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి 4 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పెద్దపల్లి నందన గార్డెన్స్ లో జరిగే ఆల్ ఇండియా ఫోటో పరివార్ "ఫోటో మేళ" పోస్టర్ ను సీఐ ప్రవీణ్ కుమార్, ఎన్టిపిసి ఎస్ఐ బి జీవన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్షణ పల్లి రాజు, జనరల్ సెక్రటరీ గుమ్ముల నవీన్ ఉపాధ్యక్షుడు బుర్ర వినయ్ సాగర్, కోశాధికారి మండే శివశంకర్, వేణు నాయక్, కావలి నరేష్,అబ్దుల్ మేహరాజ్, దెబ్బట రవి, మాడిశెట్టి సంతోష్, కనకపాల్, విజయ్ పాల్, సుందిళ్ల రాకేష్, సాయి గుజరాతి, రిపోర్టర్ కంది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు

**టీ మీడియా, ఫిబ్రవరి 1, మహానంది:** మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద మహానంది పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు.గురువారం మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ ఆద్వర్యంలో ఏఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీలు నిర్వహించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వాహనాలలో డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని పూర్తి స్థాయిలో తనిఖీలు చేస్తున్నారు. వాహనాల్లో అక్రమంగా ఏవైనా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. అంతేకాక ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సులు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.ఈ వాహనాల తనిఖీల్లో మహానంది ఏఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ప్రసాద్, నూర్ బాషా,మాభువలి తదితరులు పాల్గొన్నారు.